నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

శుక్రవారం 1డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023 | KAMAREDDY | పేజీలు : 8 PAGES



ఓటేసేందుకు వీల్‌చైర్‌లో వస్తున్న వృద్ధురాలు

- ఉదయం నుంచే ఓటర్ల బారులు
- ఉత్సాహంగా తరలివచ్చిన మహిళలు, వృద్ధులు, యువత
- కుటుంబ సమేతంగా వచ్చి ఓటేసిన అభ్యర్థులు
- ఈవీఎంలలో నిక్షిప్తమైన ప్రజా తీర్పు
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- ఎల్లుండే ఓట్ల లెక్కింపు.. తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- కామారెడ్డిలో కాంగ్రెస్ నేతల హల్‌చల్



కామారెడ్డి పట్టణంలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు



# ఓటెత్తిన చైతన్యం

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు




లోపలి పేజీల్లో

**ప్రజా చైతన్యం వెల్లివిరిసింది.** అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ గురువారం ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం పోలింగ్ గడువు ముగిసే సమయానికి ఇంకా ఓటర్లు లైన్లలో ఉండడంతో వారందరికీ ఓటేసే అవకాశం కల్పించారు. దీంతో కొన్నిచోట్ల ఓటింగ్ ముగిసే సరికి రాత్రి 8 గంటలు దాటింది. బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి, బాల్కొండ, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, జుక్కల్, బోధన్ నియోజకవర్గాల్లో పోలింగ్ బాగానే నమోదు కాగా నిజామాబాద్ అర్బన్‌లో తక్కువగా నమోదైంది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మహిళలు, వృద్ధులతో పాటు యువ ఓటర్లు ఉత్సాహంగా కదిలొచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఓటేశారు. గెలుపు తమదేనని ఓటేసినంత అనంతరం ధీమా వ్యక్తం చేశారు. అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు చోటు చేసుకున్నా పోలీసులు రంగంలోకి దిగి అల్లరి మూకలను చెదరగొట్టారు. ఈవీఎంలలో నిక్షిప్తమైన ప్రజా తీర్పు.. ఈ నెల 3వ తేదీన వెలువడనున్నది.

– నిజామాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)